# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :58 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: మంగళవారం 23-04-2024 పేజీలు:4 వెల: 2.00


### పోస్టల బ్యాలెట్ గడవువు 26 వరకు పొడిగింపు

అమరావతి,ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వారి పోస్టల్ బ్యాలెట్ ఫారమ్ నెంబరు 12ను సమర్పించే తేదీని ఈ నెల 26 వరకు పొడిగించినట్లు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 22 వరకు పోస్టల్ బ్యాలెట్ సమర్పించేందుకు చివరి తేదీ అనే ప్రచారంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు చాలా మందికి పోస్టల్ బ్యాలెట్లు అందక పోవడం, ఏ జిల్లాలో ఓటు వేయాలో లేదా ఏ నియోజకవర్గంలో సమర్పించాలో తెలియక చాలా మంది ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో సిఇఒ ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తుంటే అక్కడే ఫారం-12ను పూర్తి చేసి, అక్కడే సమర్పించాల్సి ఉంటుంది. ఇతర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఫస్ట్ సెంట్రల్ ఎక్స్ఛేంజ్‌ను ఈ నెల 28న సచివాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. ఎక్స్ఛేంజ్-2 ఓటు వేయని పోస్టల్ బ్యాలెట్లు మే 3న, మే 8న ఫెసిలిటేషన్ సెంటర్‌లో సమర్పించాల్సి ఉంటుంది. ఉపయోగించని బ్యాలెట్లు, మిగిలిపోయిన వాటిని మే 10న వెలగపూడిలోని కలెక్టర్ల

## సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం



న్యూఢిల్లీ,ఏప్రిల్22: అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతించింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని తీర్పు వెలువరించింది. మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఈ నెల ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈ మేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది. ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. 'ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించ డం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది' అని ఆ నివేదికలో పేర్కొంది. దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది.సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచారా బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది. ఆ సమయం దాటితే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి.

## ముస్లింలను తిడుతూ ఓట్లు దండుకోవడంలో మోదీ...




న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా ఓట్లు పొందాలంటే ముస్లింలను తిట్టడమే ఉత్తమ మార్గం అనే రితిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆలోచన అంటూ ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. ఇప్పుడే కాదు ఆయన 2002 నుంచే ఈ పద్ధతిని ఫాలో అవుతున్నారని విమర్శలు గుప్పించారు. మోడీ అసలు గ్యారంటీ ఓట్ల కోసం ముస్లింలను తిట్టడమేనన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ కామెంట్స్ కు కౌంటర్ గా అసదుద్దీన్ ఓవైసీ ట్వీట్టర్ ( ఎక్స్ ) వేదికగా పోస్ట్ చేశారు.కాగా, ముస్లింలను ఎప్పుడూ చొరబాటుదారులుగా, ఎక్కువ సంతానం ఉన్న వారిగా మోడీ చిత్రీకరించాడంటూ అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులను లాక్కుని ముస్లింలకు పంచుతుందని తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపద గురించి మాట్లాడుకోవాల్సి వస్తే మోడీ స్నేహితుల ప్రస్తావన తప్పకుండా వస్తుందని ఆయన గుర్తు చేశారు. దేశ జనాభాలో 40 శాతం సంపద కేవలం మోడీకి ఉన్న కొద్దిమంది సంపన్న స్నేహితుల దగ్గరే ఉందన్నారు. హిందువులను భయాందోళనకు గురి చేయడం ద్వారా ఓట్లు పొందాలనే ఎత్తుగడే తప్ప నరేంద్ర మోదీకి మరో ఆలోచన లేదన్నారు. ఆయన ఆరోపణలలో నిజం లేదని అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు.

## గెలిపిస్తే వరంగల్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను పరిష్కరిస్తాను



వరంగల్: గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తానని కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వరంగల్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి గడిచిన 10ఏళ్లలో బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు గమనించాలని కోరారు.రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను సైతం అమలు చెయకుండా రాష్ట్రానికి మొండి చేయు చూపిన బీజేపీ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో ప్రజలు, మేధావులు, యువత ఆలోచించాలని తెలిపారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అవినీతి, అక్రమాల చరిత్ర తెలిసిన వర్ధన్నపేట ప్రజలు ఎమ్మెల్యేగా తిరస్కరించారాని అలాంటి వ్యక్తిని ఎంపీ గా గెలిపిస్తే వరంగల్ లో అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు రాజ్యమేలుతాయని ఆరోపించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారం తొలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కావ్య దాఖలు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్యతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా సీతారాం నాయక్ నామినేషన్

భారతీయ జనతా పార్టీ,(బిజెపి) మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ సోమవారం నాడు, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్లిలికి వాటా ఇవ్వాలి..అప్పు ఇవ్వడం ఏంటి




కర్నూల్,ఏప్రిల్22: తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు. కర్నూల్ జిల్లాలో న్యాయ యాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'సమాజంలో చెల్లెలికి ఏ అన్న అయినా వాట ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉంది. ఇది సహజంగా అందరూ పాటిస్తారు. కానీ కొందరు వ్యక్తులు చెల్లెళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు. తామేదో చెల్లెళ్ళకు గిఫ్ట్ గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఒక్క కొసరు ఇచ్చి అదికూడా అప్పు ఇచ్చినట్లు కొందరు చూపిస్తారు. ఈ విషయం కుటుంబానికి, దేవుడికి తెలుసు ' అని ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం, అఫిడవిట్ లో పేర్కొన్న అప్పులపై సంచలన వ్యాఖ్యలు చేశారు.'వివేకా పర్సనల్ లైఫ్ ను తప్పుగా చూపిస్తున్నారని, ఇది దారుణమన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న నాయకుడు వివేకా. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్శనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని వైసీపీ నేతల్ని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్య ను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు' అన్నారు. నిందితులకు శిక్ష పడితే ఎవరూ రోడ్ల మీదకు వచ్చే వాళ్ళం కాదు. సోదరి సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితులు, హత్య చేయించిన వాళ్ళు ఒకే దగ్గర ఉన్నారు అని సీబీఐ స్పష్టంగా చెప్పింది. గూగుల్ మ్యాప్స్ అన్ని అవినాష్ రెడ్డి ఇంట్లోనే చూపుతున్నాయి. ఫోన్ కాల్స్ రికార్డ్స్ ఉన్నాయి. హత్యకు సంబంధించి డబ్బు లావాదేవీలు జరిగాయి. అన్ని ఆధారాలు అఃఎ దగ్గర ఉన్నాయి. సీబీఐ చెప్తేనే నాకు హత్య ఎవరు చేశారు అనే విషయం తెలిసింది. అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు చేశారు అని సీబీఐ చెప్పలేదు. హత్య చేయించింది వాళ్ళే కాబట్టి అన్ని ఆధారాలు వాళ్ళే అని చెప్తున్నాయి. చిన్నాన్న వివేకా హత్యతో సునీత కుమిలిపోతోంది. ఇది ఆస్తుల కోసం కాదు.. పదవుల కోసం చేస్తున్న పోరాటం కాదని వైఎస్ షర్మిల అన్నారు. బాబాయ్ వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపి, హత్యను మభ్య పెట్టాలి అని చూస్తున్నారని తెగించి న్యాయం కోసం నిలబడ్డాం అన్నారు. రేపు మాకైనా, మా పిల్లలకు అయినా ఏమవుతుందో తెలియదు అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం మొండిగా పోరాటం చేస్తున్నాం, నాకు చంద్రబాబు తో అవసరం లేదన్నారు. నేను వైఎస్ఆర్ బిడ్డను, వేరొకరి స్పీచ్ పట్టుకొని చదవాల్సిన అవసరం లేదన్నారు.

## ఫేక్ అటెండెన్స్‌తో ఫండ్స్ కొట్టేశారు..



రంగంలోకి టాస్క్‌ఫోర్స్..

గోదావరిఖని: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి కౌశల్ కేంద్ర (పీఎంకేకే) పథకంలో అక్రమాలు జరిగాయని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. దీనికి సంబంధించి నకిలీ వేలిముద్రల ద్వారా అవకతవకలకు పాల్పడిన అల్టిమేట్ ఎనర్జీ రీసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులను అరెస్టు చేసినట్టు తెలిపారు. సోమవారం కమిషనరేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జున్, నర్సంపేటకు చెందిన సలీం జాఫర్, వెంకటేశ్, మంచిర్యాలకు చెందిన దేవేందర్ కలిసి నకిలీ వేలిముద్రల ద్వారా అక్రమాలకు పాల్పడడంతో అరెస్టు చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పీఎంకేకే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించనున్నట్టు తెలిపారు. ఈ స్కీమ్‌ను అల్టిమేట్ ఎనర్జీ రీసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భోపాల్ కేంద్రంగా నిర్వహిస్తోందని, దేశంలోని నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ పెంచేలా దీనికి బాధ్యతలు అప్పగించారన్నారు. సంస్థకు సంబంధించి తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా కార్యాలయం ఏర్పాటు చేయగా, భోపాల్‌లో హెడ్ ఆఫీసర్ ఆర్గనైజర్‌గా సాహిల్ వలీ, హైదరాబాద్‌లోని మధురానగర్ కార్యాలయ ఆఫీస్ ఇన్‌చార్జిగా ఆవునూరి శ్రీనివాస్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మంచిర్యాల, హుజూర్‌నగర్, జనగామలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. మంచిర్యాలలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ పని చేస్తుండగా, 2020 నుంచి ఏడాదికి 320 మందికి ప్రతి సెంటర్‌లో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తున్నారన్నారు.

అటెండెన్స్ ఆధారంగా..

యువతకు కోర్సులలో ట్రైనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక యువకునికి రూ.13వేల చొప్పున నిధులు మంజూరు చేయగా, ఈ ఏడాది నుండి 720 మందికి పెంచి, ఒక్కో యువకునికి ట్రైనింగ్ కోసం 3వేల రూపాయల చొప్పున కేటాయించిందన్నారు. కోర్సులకు హాజరయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారంగా మాత్రమే నిధులు కేటాయిస్తారని, మంచిర్యాల సెంటర్‌లో ఈ ఏడాది 300అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఇందులో రోజు సగటున 50మంది యువకులే హాజరవుతుండడంతో సంస్థకు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు వస్తున్నాయని, దీంతో సంస్థకు రాబడి తక్కువ కావడంతో హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి, హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ ఆవునూరి శ్రీనివాస్ ఆదేశాలతో మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్థుడైనా నర్సంపేటకు చెందిన విజయ్ అనే వ్యక్తి సూచనలతో నర్సంపేటకు చెందిన సలీం జాఫర్, వెంకటేశ్వర్లు సహాయంతో 250 మంది అభ్యర్థుల నకిలీ వేలి ముద్రలను తయారు చేసి గైర్హాజరైన అభ్యర్థుల అటెండెన్స్‌ను ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్‌లో నమోదు చేస్తున్నారు. ఎవరూ రాకున్నా అభ్యర్థులంతా హాజరైనట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేస్తున్నారన్నారు. ఈ స్కామ్ గురించి సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాలలో నిర్వహిస్తున్న సెంటర్‌లో ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించడంతో స్కామ్ వెలుగులోకి వచ్చిందన్నారు. డీసీపీని విచారణకు ఆదేశించడంతో మంచిర్యాల పోలీస్‌లు దేవేందర్‌ను పట్టు-కొని ఆఫీస్‌లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్, ఆఫీస్ రికార్డ్స్ ను జప్తు చేసి కేసు నమోదు చేశామన్నారు. విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీస్‌లు హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేటకు చెందిన సలీం జాఫర్‌ను, వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారివద్దనుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేశారన్నారు.స్కామ్‌లో ప్రధాన సూత్రదారులైన భోపాల్‌కు చెందిన సాహిల్, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్‌లను అరెస్ట్ చేయాల్సి ఉందని సీపీ స్పష్టం చెశారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా ఇంట్లో ఏసీబీ సోదాలు



మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హనుమకొండలోని ఆమె ఇంటితోపాటు సూర్యాపేటలో నివాసముంటున్న తస్లీమా భర్త ఇంట్లో కూడా తనిఖీలు చేస్తున్నారు.గత నెల 22న లంచం తీసుకుంటూ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే.

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీశ్ తన 128 గజాల స్థలానికి రిజిస్ట్రేషన్ కోసం మార్చి నెల మొదటి వారంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్‌ను సంప్రదించాడు. ఆమె సూచన మేరకు కార్యాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆలేటి వెంకటేశ్‌ను కలువగా.. ప్రభుత్వ ధర ప్రకారం గజానికి రూ.100 ఉంటుందని, కానీ ఇక్కడ మాత్రం గజానికి రూ.200 చొప్పున ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని వెంకటేశ్ చెప్పాడు.దీంతో హరీశ్ మళ్లీ సబ్ రిజిస్ట్రార్‌ను కలిశాడు. మొత్తం రూ.19,200 ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పింది. వెంటనే ఆయన వరంగల్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఒప్పందంలో భాగంగా హరీశ్ గత నెల 22న కార్యాలయానికి వెళ్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు డబ్బులు ఇవ్వబోయాడు. ఆఫీస్‌లో పనిచేసే వెంకటేశ్‌కు ఇవ్వాలని ఆమె సూచించడంతో బాధితుడు హరీశ్ రూ.19,200ను వెంకటేశ్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంకటేశ్ వద్ద రూ.19,200లతోపాటు అదనంగా 1.72 లక్షలు లభించాయి. కార్యాలయంలో కూడా సోదాలు నిర్వహించారు. తస్లీమాతోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకటేశ్‌పై కేసు నమోదు చేశారు.

అవినీతి మార్గం.. సేవ పేరుతో ప్రచారం

అవినీతిని మార్గంగా ఎంచుకొని సేవ పేరుతో ప్రచారం పొందుతున్న మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ తస్లీమా నస్రిన్ నైజం బయటపడింది. తస్లీమాకు ఉద్యోగం వచ్చిన తర్వాత ములుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా 12 ఏండ్లు అకడే విధులు నిర్వహించింది. గత ఏడాది బదిలీల్లో భాగంగా మహబూబాబాద్‌కు వచ్చింది. ప్రభుత్వ సెలవులు వస్తే చాలు మహిళలతో కలిసి నాట్లు వేయడం, పత్తి ఏరడం, మిర్చి తెంపడం వంటి కార్యక్రమాలు చేస్తూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసుకుంటుంది. కార్యాలయానికి వచ్చే సమయంలో ఆటో, బస్సు, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేస్తూ విస్తృత ప్రచారం చేస్తుంది. ఈమె ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం, ఎవరైనా మరణిస్తే వారి ఇంటికి వెళ్లి 25 కిలోల బియ్యం బస్తా, నగదు ఇచ్చి ఫొటోలు దిగడం వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయడం చేస్తుంటుంది. తస్లీమా మరో కోణంలో రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధుల తో సెల్ఫీలు దిగుతూ బాబాయ్, తమ్ముడు అంటూ వరుసలు కలిపేస్తుంది. ఏసీబీ అధికారుల దాడుల్లో తస్లీమా అసలు నైజం బయటపడింది.

### భువనగరి అభ్యర్థిగా క్యామ మల్లేశ నామినేషన్

యాదాద్రి భువనగిరి,ఏప్రిల్22: భువనగిరి పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా క్యామ మల్లేష్ రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జండగేకు అందజేశారు. ఆయన వెంట మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, ఉమా మాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

### తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు

హైదరాబాద్,తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన పక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడింగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ పక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు.

# ఆర్థికంగా మహిళల పురోగతికి చేయూత

నెల్లూరు,మహిళలు వారి కుటుంబాలకి ఆర్థిక మంత్రిలా ఉండేలా చేశానని... డ్వాక్రా గ్రూపులు పెట్టించి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం జిల్లాలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఇచ్చామన్నారు. ఇవాళ ఆడపిల్లలకే ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితి తెచ్చామని.. మగబిడ్డల కంటే ఆడబిడ్డలే ఎక్కువ జీతాలు తీసుకుంటున్నార న్నారు. దీపం పథకం పెట్టి అందరికీ వంట గ్యాసు ఇచ్చామని తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడాలని మరుగుదొడ్లు కట్టించామని గుర్తుచేశారు. సమాజంలో మగ, ఆడ అనే తేడా లేదని.. మగవాళ్లకి లెఫ్ట్ బ్రెయిన్ పనిచేస్తే... ఆడబిడ్డలకి రైట్ బ్రెయిన్ పనిచేస్తుందని చెప్పారు. ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు అని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని.. ఎన్డీఏ మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇవ్వబోతుందని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలని ప్రపంచంలోనే శక్తివంతులుగా చేసే బాధ్యత తనది అని స్పష్టం చేశారు. జగన్ పొట్టనిండా అబద్దాలే అని... నోటి నిండా అబద్దాలే అని విరుచుకు?పడ్డారు. జనానికి ఇచ్చిన దానికంటే దోచేది ఎక్కువ అని ఆరోపించారు. బటన్ నొక్కి బొక్కింది ఎంత? దొబ్బేసింది ఎంత? జగన్ ఓ అసమర్ధుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. కొండలని మాయం చేశారని... ఖనిజ సంపదనీ దోచేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక అందరికీ ఇళ్లు ఇస్తామని.. రెండు సెంట్లు లెక్కన స్థలమిచ్చి ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. 'నేను సీఎం అయిన వెంటనే మెగా డీఎస్సీ ÷లు మీదే మొదటి సంతకం చేస్తా' అని చెప్పారు. రైతుకూలీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని.. ఏడాదికి ప్రతి రైతు కూలి కుటుంబానికి రూ.20వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. దిశ చట్టం ఉందా? కనీసం నిర్భయ చట్టం ద్వారా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్గా ఉండాలనేది నా లక్ష్యం. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని చేయాలనేదే నా జీవిత లక్ష్యం. పేదరికంలేని సమాజాన్ని చూడాలన్నదే నా ఆశయం. జగన్ రెడ్డి కాదు... జ'గన్' రెడ్డి. మద్యం, మద్యం షాపులూ ఆయనవే. భూముల మీద హక్కులూ ఆయనవే. సంపద సృష్టించడం చాలా తేలిక. ఇప్పుడు ఆ సంపదంతా కొందరే దోచుకుంటున్నారు. మహిళలలో బ్రహ్మాండమైన చైతన్యం ఉంది. ఆడబిడ్డలను చదివించాలని ఎన్టీఆర్ భావించారు. పద్మావతి యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. ఆస్థిలో సమానహక్కు కల్పించారు. మగవారితో సమానంగా మహిళలూ రాజకీయాల్లో రాణించాలి. చట్టసభల్లో కూడా మహిళలు ఉండాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

హైదరాబాద్,ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి ఎంజి బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. . ఎండ కారణంగా ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటేసి.. పాలకులను ఎంచుకోవాలని సూచించారు. ఓటరు ఆన్లైన్ ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి చూపించైన ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని వికాస్ రాజ్ తెలపారు. ఓటుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ పోలింగ్ లో పాల్గొనాలని.. యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు సజ్జనార్. ఎంజీబీఎస్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్లో ఓటర్లకు అవగాహన పెంచేలా ఎన్నికల సంఘం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసింది. ఫొటో ఎగ్జిబిషన్ను తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ శనివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ఫొటో ఎగ్జిబిషన్ కొనసాగనున్నది. ఈ సందర్భంగా సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ... ఓటర్లు ఆన్లైన్ మాధ్యమాల ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ సెంటర్ చెక్ చేసుకున్న తర్వాత ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి ఎన్నికల నిర్వాహకులకు చూయించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. ఓటు హక్కు మన బాధ్యత అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనల్ని ఎవరు పాలించాలో మనమే ఎన్నుకోవాలని అన్నారు. మీ ప్రాంతాన్ని ఎవరు అద్భుతంగా అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేయాలని.. తప్పకుండా ఓటు మాత్రం వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు రద్దీ ఉన్న ప్రదేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు. ప్రజలకు ఓటర్ అవగాహన పెంచేందుకు సీఈఓ వికాస్ రాజ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఎంజీబీఎస్‌లో ఈ ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోజు ఎంజీబీఎస్ బస్టాండ్ నుంచి లక్ష మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని వివరించారు. ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. యువత ముందుకు రావాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎండీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

## నీవా..నా జాతి,నీతి గురించి మాట్లాడేది


మహబూబ్‌నగర్,ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగవు నువ్వు.. నా బాగోతం చెబుతానంటావా? అంటూ..సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ నేత డీకే అరుణ సవాలు విసిరారు. మిస్టర్ రేవంత్ రెడ్డి.. నీ చరిత్ర ఏంటో ప్రజల ముందు బయటపెడతా అని మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరులోని తెలంగాణ చౌరస్తాకు రా అని సవాలు విసిరారు.నా నీతి, జాతి, డీకే సత్యారెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఒక మహిళ అని చూడకుండా నోటికొచ్చినట్లు దొరసాని.. తొక్కుతా.. అంటూ చేసిన అహంకార మాటలు మానుకోవాలని హెచ్చరించారు. నీ తల్లి, చెల్లి, నీ కూతుర్ని అడుగు మహిళ అంటే ఏమిటో చెబుతారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ప్రజల మన్ననలు పొందుతుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లాలోనే ఐదుసార్లు పర్యటించారని తెలిపారు. ఆగస్టులోగా రైతులకు రుణమాఫీ చేయకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా..? అని ప్రశ్నించారు.

# ఎంపి అభ్యర్థులు అంతా కోటీశ్వరులే




హైదరాబాద్,ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థుల ఆస్తులు, అప్పుల లెక్కలు చూపాల్సి ఉంటుంది. దీంతో ప్రతి ఒక్కరూ అఫిడవిట్లను దాఖలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటిదాకా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దాదాపు అందరూ కోటీశ్వరులే ఉన్నారు. నామినేషన్లతో పాటు వారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు కలిగిన అభ్యర్థులు కొందరు తమకు సొంతిళ్లు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం.ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఆయన సతీమణి రూ.1.20 కోట్లు బాకీ ఉన్నారు. రూ.18.89 కోట్ల విలువైన స్థిరచరాస్తులు కలిగిన ఒవైసీ లోక్‌సభ ఇచ్చే వేతనంతోనే జీవనం సాగిస్తున్నారు. ఎంఐఎం తరఫున హైదరాబాద్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన అసదుద్దీన్ తన ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ప్రస్తుతం శాస్త్రిపురం మైలార్‌దేవ్‌పల్లిలోని తమ నివాసం మొత్తం విస్తీర్ణం 1,30,680 ఎస్‌ఎఫ్‌టి ఉండగా, ఇందులో 36,250 భవన నిర్మాణం ఉందని తెలిపారు. ఇందులో తనకు 3/4, భార్యకు నాలుగోవంతు వాటా ఉందన్నారు. 36,250 ఎస్ఎఫ్‌టీలో చేపట్టిన భవన నిర్మాణ ఖర్చులో తన భార్య వాటా కింద తనకు రూ.1.20 కోట్లు బాకీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని మిస్రీగంజ్‌లో 3843 ఎస్ఎ?ఫటి స్థలంలో మరో నివాసం ఉందన్నారు. ఈ భవనాన్ని రూ.2.04 కోట్లకు కొనుగోలు చేయగా ప్రస్తుత విలువ దాదాపు రూ.19.65 కోట్లు ఉందని తెలిపారు. మొత్తం రూ.2.88 కోట్ల విలువైన చరాస్తులు, రూ.16.01 కోట్ల స్థిరాస్తులు కలిపి మొత్తం రూ.18.89 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తెలిపారు. తన పేరున రూ.4.30 కోట్లు, భార్య పేరుతో రూ. 2.75 కోట్ల చొప్పున మొత్తం రూ.7.05 కోట్ల అప్పులున్నాయన్నారు. లోక్‌సభ ఇచ్చే వేతనమే తన జీవనాధారమని పేర్కొన్నారు. తన వద్ద రూ.2లక్షలు, తన భార్య వద్ద రూ. 50వేలు నగదు ఉండగా.. మూడు బ్యాంకుల్లో కలిపి రూ.1.56 కోట్లు, తన భార్య పేరున ఒక బ్యాంకులో రూ.1.30 లక్షలున్నాయని ప్రకటించారు. తనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు. భార్య పేరిట రూ. 14.41 లక్షల విలువైన 20 తులాల బంగారం ఉందని వెల్లడించారు. ఇక, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హైదరాబాద్‌లో తనపై మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ప్రకటించారు., ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దంపతుల వద్ద సుమారు ఏడు కిలోల బంగారం ఉంది. వినోదరావు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆ దంపతులకు రూ.16.23 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో వినోదరావు పేరిట రూ.11.65 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులోని రూ.7.04 కోట్ల చరాస్తుల్లో రూ.1.90 కోట్లు విలువ చేసే మూడున్నర కిలోల బంగారం, రూ.1.82 లక్షల విలువైన 32.700 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు సతీమణి పేరిట రూ.1.92 కోట్లు విలువ చేసే 3.261 కిలోల బంగారం, రూ.19.66 లక్షల విలువైన 29.800 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు పేరిట రూ.3.42లక్షల అప్పులు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన కుటుంబానికి రూ.1.41 కోట్లు ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తన మీద 3 ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు తెలిపారు. రూ.16500 నగదు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తనతోపాటు తన కుటుంబంలో ఎవరికీ సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి సొంతిల్లు లేదు. తన కుటుంబానికి రూ.3,31,71,049 ఆస్తులు ఉన్నాయని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.71,28,903 లక్షల చరాస్తులు, రూ.35 లక్షల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొనగా, తన భార్య ఆశ్లేషారెడ్డి పేరిట రూ.1,90,42,146 చరాస్థులు, రూ.35ల క్షల విలువ చేసే స్థిరాస్థులు ఉన్నట్లు తెలిపారు. వంశీకి సంబంధించి రూ.15.92 లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు, తన భార్యపై రూ.99.54 లక్షలు విలువ చేసే 1500గ్రాముల నగలు, రూ.75 లక్షలు విలువ చేసే వజ్రాల నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. తన స్వగ్రామం అప్పారెడ్డిపల్లిలో 5 ఎకరాలు, తన భార్య పేరిట మరో 5 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. తనకు ఒక ఫార్చునర్ కారు, రూ. 20.76 లక్షల కారు లోను ఉందని వెల్లడించారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన కుటుంబానికి రూ.46,99,78,409 ఆస్తులు ఉన్నాయని ఎన్నికల ఆఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఆయన పేరున స్థిర, చరాస్థులు మొత్తం రూ.35,03,18,818, ఆయన భార్య అనిత పేరు మీద రూ.11,96,59,593 ఉన్నాయని తెలిపారు. తనకు రూ.1,28,17,844 అప్పు ఉండగా, భార్యకు రూ.1,93,83,212 అప్పులున్నాయని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన గడ్డం వంశీకృష్ణ కోటీశ్వరుడే కానీ ఆయనకు సొంత కారు లేదు. వంశీకృష్ణ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు రూ.21,59.73,094 స్థిర, చరాస్తులు ఉన్నాయి. స్థిర ఆస్తుల విలువ రూ.4,17,05,497 కాగా, ఆయన భార్య పేరిట రూ.52,03,178 విలువైన ఆస్తులు ఉన్నాయి. అలాగే రూ.6.83 కోట్ల విలువైన రుణాలు ఉన్నాయి. వంశీకృష్ణ పేరిట రూ.17,42,67,687 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఆయనపై ఎలాంటి కేసులు లేవు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనకు రూ.1,30,34,911 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.40 లక్షలు, భార్య పేరిట కోటి 23 లక్షల స్థిర ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన పేరిట రూ.90,34,911, భార్య పేరిట రూ.2,69,25,849 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. తన వద్ద రూ.20 వేలు, భార్య వద్ద రూ.15 వేలు నగదు ఉందన్నారు. తనకు రెండు ఇన్నోవా వాహనాలు, భార్యకు ఒక బొలేరో వాహనం ఉన్నాయని, తనపై ఎలాంటి కేసుల్లేవని పేర్కొన్నారు. తనకు రూ.28,75,465, భార్య పేరిట రూ.1,74,81,512 అప్పులు ఉన్నాయని ఈశ్వర్ వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తమ దంపతులకు రూ.4,53,55,087 విలువైన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన వద్ద రూ.70 వేలు, భార్య వద్ద రూ.25 వేలు నగదు ఉన్నదని తెలిపారు. అలాగే తమ కుమార్తె వద్ద రూ.15 వేలు, కొడుకు వద్ద రూ.10 వేలు ఉన్నట్లు చూపించారు. తన పేరిట వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.18.71 లక్షలు ఉన్నాయని, భార్య కావ్య పేరిట రూ.2.38 లక్షలు ఉన్నట్లు చూపించారు. భార్య పేరు మీద 1.63 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని అఫిడవిట్‌లో వివరించారు. నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు రూ.3,85,90,017 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. చీమన్‌పల్లిలో 25 ఎకరాల భూమి, భార్య పేరు మీద 6 ఎకరాల 21 గుంట భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఒక ఇల్లు, రాజేంద్రనగర్‌లో 500 గజాలు, కొండాపూర్‌లో 100 గజాలు, జక్రాన్‌పల్లిలో 6 ఎకరాల 20 గుంటల భూమి, బీబీపూర్‌లో 3 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు రూ.2.69 కోట్లు, భార్య స్వరూప పేరిట రూ.92.90 లక్షల విలువైన చరాస్తులున్నాయి. తనకు 600 గ్రాములు, సతీమణికి 750 గ్రాముల బంగారం, 17 కిలోల వెండి ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన పేరిట స్థిరాస్తులు లేవని చూపిన ఆయన భార్య పేరిట వివిధ ప్రాంతాల్లో రూ.93.96 లక్షల విలువైన భవనాలు ఉన్నట్టు పేర్కొన్నారు. రూ.97 లక్షల విలువైన వోల్వో కారు, రూ.21.03 లక్షల స్కార్పియో, భార్య పేరిట రూ.20.16 లక్షల హ్యూండయ్ వెర్నా కారు, రూ.50 లక్షల వాహన రుణం ఉన్నట్టు చూపారు.నిజామాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తమకు రూ.97,53,52,312 విలువైన స్థిర,చరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రకటించారు. చరాస్తుల విలువ రూ.47,71,90,312, స్థిరాస్తుల విలువ రూ.49,51,62,200గా చూపించారు. భార్య పేరిట రూ.12,11,70,114 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. డిపెండెంట్ పేరు మీద రూ.24,97,647 ఉన్నట్లు తెలిపారు. తనకు రూ.19,17,38,918లు, భార్య పేరిట రూ.11,43,63,000 అప్పులు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట ఓ ఫార్చ్యునర్ కారు, భార్యపేరు మీద ఇన్నోవా కారు ఉన్నట్లు తెలిపారు. 850 గ్రాముల బంగారం, రూ.92,89,000 విలువైన షేర్లు ఉన్నాయని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని కమర్షియల్ బిల్డింగ్‌లో 39,200 స్క్వేర్ ఫీట్ల ఎలాట్, నందిహిల్స్‌లో ఒక ఎలాట్ ఉన్నట్లు పేర్కొన్నారు. తనపై 22 కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు.మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తనకు రూ.21.07 కోట్లు విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో స్థిరాస్తులు రూ.12.94 కోట్లు, చరాస్తులు రూ.9.13 కోట్లుగా చూపించారు. అలాగే, రూ.12.11 కోట్ల రుణాలున్నట్లు తెలిపారు. తన వద్ద రూ.2.5 లక్షలు నగదు ఉందని, బ్యాంకు ఖాతాల్లో రూ.5.2 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. తమ కుటుంబానికి 46.25 ఎకరాల వ్యవసాయ, వ్యవసాయేతర భూములున్నాయని పేర్కొన్నారు. తన భార్య మంజులకు 14 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని వివరించారు. మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తనపై చెన్నైలో కిడ్నాప్ కేసు నమోదైందనిఅఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన మీద చెక్ బౌన్స్ సహా ఆరు కేసులు ఉన్నట్లు తెలిపారు. మజీద్‌పూర్‌లో 2కోట్ల విలువ చేసే సాగుభూమి ఉందని, 2.45కోట్ల అప్పు ఉన్నట్లు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లో 50లక్షల విలువైన భవనం ఉందని తన భార్య పేరిట రూ.94,00,392 ఆస్తులున్నట్టు పేర్కొన్నారు.

# 15 అంతస్తుల ఆటోమేటెడ్ మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్



హైదరాబాద్ నగరవాసులను ట్రాఫిక్ సమస్యతో పాటు పార్కింగ్ సమస్య కూడా ఇబ్బంది పెడుతోంది. ఈ పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తలపెట్టిన.. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో%ౌ% దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టారు.ఈ మేరకు ఆదివారం రోజున ఇంజనీరింగ్ అధికారులతో కలిసి HMRL ఎండీ, ఎంఎల్‌పీ పనులను ఎన్వీఎస్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రాజెక్టును పీపీపీ విధానంలో రూ.80 కోట్లతో నిర్మించామని తెలిపారు. నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్‌కు సమీపంలో హెచ్‌యంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది.లక్షా నలభై నాలుగు వందల చదరపు అడుగుల మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 68 శాతం పార్కింగ్‌కు, మిగిలిన 32 శాతం వాణిజ్య సౌకర్యాలకు కేటాయించినట్లు వివరించారు. 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం, ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన ఒక థియేటర్ కూడా ఉండనుంది. పార్కింగ్ స్థలంలో 250 కార్లు, 200 ద్విచక్రవాహనాలు నిలుపుదలజేసే అవకాశం ఉందని వివరించారు. అతి త్వరలో ఆధునిక పార్కింగ్ సౌకర్యం ప్రజలకు అందుబాటులోకి రానుందని ఎన్వీయస్ రెడ్డి తెలిపారు.

## మోకాళ్ల యాత్ర చేసినా కెసిఆర్‌ను నమ్మరు

హైదరాబాద్,బస్సుయాత్ర కాదుకదా..మోకాలు యాత్ర చేసినా బిఆర్ఎస్‌ను, కెసిఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణను అవినీతిమయం చేసి కయుటుంబ పాలనతో అభివృద్ధిని కాలరాసిన కెసిఆర్‌ను ప్రజలు తిరస్కరించారని, ఈ ఎన్నికల తరవాత ఇక బిఆర్ఎస్ అనేది ఉండదని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైటింగ్ చేసుకుంటున్నాయని లక్ష్మణ్ అన్నారు. ఇపార్టీ స్టేట్ ఆఫీస్ లో ఆయన మాట్లాడారు. బస్సు యాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా కేసీఆర్ ను ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. ఓటర్లను కలవడంలో తమ పార్టీ అభ్యర్థులు ముందుండడంతో బీజేపీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నట్టు కనిపిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీకి 12 సీట్లు వస్తాయని రాజ్ నాథ్ సింగ్ చెప్పడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు జీర్ణించుకోలేక.. పత్రికల్లో శీర్షికల కోసం అవాకులు, చెవాకులు

# ఎన్నికల ముందు నిరుద్యోగలుకు టోపీ

అమరావతి,ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల కప్రకటన చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లుగా కాలయాపన చేసి ఇప్పుడు ప్రకటించడం, అది కోర్టుల్లో నలిగి వాయిదా పడడం వంటివి జగన్ అసమర్థతకు నిర్శనంగా చూడాలి. జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు– ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక పక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, నోటిఫికేషన్ వెలువరించింది. భారీగా ఆశల కల్పించి వారిమీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం. ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు ప్రచారం వేసుకోవడం అర్థరహితం. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ? ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం, అది కోర్టుల కారణంగా ఆగిపోవడం నిరుద్యోగులను మోసగించటమే!

# హీటెక్కిస్తున్న పాలిటిక్స్...

హైదరాబాద్,రాష్ట్రంలో మొన్న ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మార్పిడి జరిగిన వేడి పార్లమెంట్ ఎన్నికలొచ్చినా చల్లారడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేపట్టినప్పటి నుంచి సర్కారు కూలిపోతోందని బీఆరెస్,బీజేపీ ముఖ్యనాయకుల శాపనార్థాలు ప్రారంభమయ్యాయి. వరంగల్ కేంద్రంగా ప్రారంభమైన సెగలు, పగలు కొనసాగుతూ ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారాయి. తెలంగాణలో పాపులర్ డైలాగ్ గా మీ పార్టీ ఎమ్మెల్యేలు మా పార్టీతోఅందులో నాతో టచ్ లో ఉన్నారంటూ చెప్పుకోడం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయింది.కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్ ముఖ్యనాయకుల నోటివెంట మీ పార్టీ ఎమ్మెల్యేలు మా పార్టీతో టచ్ లో ఉన్నారు. నేడో రేపో చేరిపోతారు. మీ పార్టీ ఎమ్మెల్యేలను ఖాళీ చేయడం చిటికెలో పని అంటూ డైలాగులు పేల్చడం పరిపాటిగా మారింది. తిరిగి మేము అధికారంలోకి వస్తామంటూ బీఆరెస్, బీజేపీ నాయకులు ప్రకటిస్తున్నారు. రాష్ట్రంలో ఈ డైలాగ్ వార్ ను బీఆరెస్, బీజేపీ నాయకులే ప్రారంభించారు. తమ ప్రభుత్వాలు సుస్థిరమైనవి, కాంగ్రెస్ ప్రభుత్వం అస్థిరమైందని చాటిచెప్పేందుకు ఈ విమర్శలు చేపట్టారు.ఈ మాటలు రికార్డుచేసి వినిపించినట్లుగా పదేపదే నాయకులు వల్లెవేస్తున్నారు.

### కేసీఆర్ వర్సెస్ రేవంత్

టచ్ పాలిటిక్సు పై మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ పడగొడుతుందని జోస్యం చెప్పారు. 104 మంది ఎమ్మెల్యేలున్న తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారన్నారు. ఇదిలాఉండగా బీఆరెస్,బీజేపీ నాయకులు తమతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చెబుతుండగా కాంగ్రెస్ మాత్రం టచ్ లో ఉన్నారంటూనే రోజుకో ఎమ్మెల్యేను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. నేటికి చేరిన ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరింది. కేసీఆర్ స్పందన పై సీఎం రేవంత్ రెడ్డి మరింత ఘాటుగా స్పందించారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో చూద్దాం%ౌ% రేవంత్ రెడ్డిని ముట్టుకుంటే హైటెన్షన్ వైర్ ను ముట్టున్నట్లే నువ్వు కాంగ్రెస్ వైపు చూస్తే నీ సంగతి చూస్తామంటూ మహబూబ్ నగర్ మీటింగ్ లో వ్యాఖ్యానించారు.

### బీఆరెస్ నాయకుల ప్రారంభం

కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజులకే బీఆరెస్ నాయకులు, ఎమ్మెల్యేలు పల్లారాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి (ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరారు) మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్నాళ్ళ ముచ్చటే త్వరలో బీఆరెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ప్రకటించి సంచలనానికి తెరతీశారు. ఆ తర్వాత మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ నుంచి నాయకులంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతోందంటూ వ్యాఖ్యానించారు. తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ప్రకటిస్తూ వచ్చారు.

### కొనసాగిస్తున్న బీజేపీ నాయకులు

తామేమి తక్కువ కాదని బీజేపీ ఎంపీలక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటూ చెబుతూ వస్తున్నారు. గమ్మత్తేమిటంటే ఈ ప్రభుత్వాన్ని మేము మాత్రం కూల్చమంటూ సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐదుగురు మంత్రులు తమతో టచ్ లో ఉన్నారంటూ చెప్పారు. తమ ఎమ్మెల్యేల జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామంటూ ప్రకటించారు. తొలుత ఓటమి నుంచి బయటపడేందుకు మాట్లాడినా, తర్వాత కేడర్, నాయకులను నిలబెట్టుకునేందుకు మాట్లాడినట్లు భావించినా%ౌ%తర్వాత ప్రభుత్వం పడిపోతుందనడం రివాజుగా మారింది. నెల రోజుల తర్వాత కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ప్రతిస్పందించారు. విపక్ష ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని చెబుతూ ఆచరణలో అమలు చేస్తూ ఝలక్ ఇస్తున్నారు.

